
మధుబాబు
సీక్రెట్ 'ఏజెంట్'
మిస్టర్ షాడో

# సీక్రెట్ ఏజెంట్ మిస్టర్ షాడో

రచన

మధుబాబు

Kinige

© Author
© Madhu Baabu
This digital book is published by -
కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

---

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.

# సీక్రెట్ ఏజెంట్ మిస్టర్ షాడో

యాక్సిలేటర్ మీద కాలు నొక్కి పట్టాడు శ్రీకర్[1]. గాలిలో ఎగురుతున్నట్లు పరుగులు తీయసాగింది బ్లూ అంబాసిడర్. ఎదురు వచ్చిన వాహనాలన్నీ ఖంగారుగా పక్కకు తొలగి దారి యివ్వసాగాయి. ట్రాఫిక్ కానిస్టేబుల్స్ బ్లూ అంబాసిడర్ నెంబర్ని నోట్ చేసుకుంటున్నారు.

అవేమీ గమనించే స్థితిలో లేడతను. దృష్టి రోడ్డు మీద లగ్నమై వున్నది. చేతులు యాంత్రికంగా స్టీరింగ్‌ని కంట్రోల్ చేస్తున్నాయి. కార్నర్స్‌లో టర్న్ ఐనప్పుడల్లా తల్లకిందులు అవుతుందేమో అనిపించేటంత వేగంగా పోనిస్తున్నాడు.

సి.ఐ.బి. హెడ్ క్వార్టర్స్ నుంచి సెంట్రల్ గవర్నమెంట్ ఆఫీసర్స్ క్వార్టర్స్ చేరుకోవటానికి సరిగ్గా పది నిమిషాలు పట్టింది.

క్వార్టర్స్ నెంబర్ థర్టీవన్ ముందు నడన్ బ్రేక్‌తో ఆపాడు. దుమ్ము తెరల మధ్య ఆగిపోయింది అంబాసిడర్.

డ్రాయింగ్ రూమ్‌లో కూర్చుని 'ఫెమినా' చదువుతున్నది బిందు. కారు మోత విని కర్టెన్ తొలగించుకొని బయటకు వచ్చింది.

ఇంజన్ న్యూట్రన్ లోనే వుంచి కిందికి దిగుతున్నాడు శ్రీకర్. బిందును చూడగానే ఒక కాలు లోపలే వుంచి డోర్ పట్టుకొని నిలబడిపోయాడు.

---

[1] సి.ఐ.బి. జూనియర్ ఏజెంట్ శ్రీకర్ గురించి - "ది గర్ల్ ఫ్రం సి.ఐ.బి., కిస్ కిస్ కిల్ కిల్, ఎస్సైన్‌మెంట్ లవ్ బర్డ్, డైనమైట్ డోరా" మొదలగు నవలల్లో వివరించబడింది.

"కమాన్ సిస్టర్.... హర్రీ......." అని అరిచాడు.

"ఏమిటి శ్రీకర్.... ఎందుకీ హడావుడి?" నవ్వుతూ కారు దగ్గిరికి పోయింది బిందు.

స్టీరింగ్ ముందు కూర్చుని రెండో డోర్ ఓపెన్ చేశాడు శ్రీకర్. క్లచ్ మీద కాలు పెట్టి గేర్స్ మార్చసాగాడు.

బిందు చిరునవ్వు మాయమై పోయింది. నొసలు ముడి వేస్తూ కారులో కూర్చున్నది. ఎంత వేగంగా వచ్చిందో అంతే వేగంగా వెనుదిరిగింది బ్లూ అంబాసిడర్. పదిహేను నిముషాలలో పాలం విమానాశ్రయాన్ని సమీపించింది.

దాన్ని పార్కింగ్ లాట్‌లో వదిలి బిందు చెయ్యి పట్టుకొని రిసెప్షన్ రూమ్స్ వైపు పరుగు తీశాడు శ్రీకర్.

బిందుకు ఏమీ అర్థం కాలేదు. ఆ సమయంలో అడిగినా సమాధానం యిచ్చేటట్లు కనిపించ లేదతను. తనే చెప్తాడులే అని మౌనంగా అనుసరించింది.

"సారీ సర్..... షిల్లాంగ్ పోయే విమానం కాన్సిల్ అయింది. సాయంత్రం ఆరు గంటలకు ఒక డకోట బయల్దేరుతోంది. కావాలంటే అందులో ప్రయాణించే ఏర్పాట్లు చేస్తాం" సున్నితంగా పరిస్థితిని వివరించింది టికెట్ కౌంటర్‌లోని యువతి.

"మేము చాలా తొందరగా పోవాలి మిస్....." నిస్సహాయంగా అన్నాడు శ్రీకర్.

పెదవి విరిచిందా యువతి. ఆమె మాత్రం ఏం చేయగలదు?

“ఉయ్ హేవ్ టు గో టు  షిల్లాంగ్. ఉయ్ హేవ్ టు గో నౌ” అంటూ చుట్టూ చూశాడు శ్రీకర్.

“అది కాదు శ్రీకర్..... అసలు సంగతి _” బిందు మాట నోటిలోనే ఆగిపోయింది.

అప్పుడే రన్‌వే మీదికి దిగింది బ్రిటిష్ ఓవర్ సీస్ ఎయిర్‌వేస్ కార్పొరేషన్ వారి వైకౌంట్ విమానం, లండన్ నుంచి సింగపూర్ పోతున్నది.

“జస్ట్ ఎ మినిట్ బిందూ... క్షణంలో వచ్చేస్తాను” అంటూ పాంటు జేబు లోనుంచి వాలెట్ తీసి బయటకు పరిగెత్తాడు శ్రీకర్.

రిసెప్షన్ బిల్డింగ్ పక్కగా ట్రావెలింగ్ ఏజెన్సీ ఆఫీసులు వున్నాయి. బిల్డింగ్ రెండో అంతస్తులో వున్నది ఒ.ఎ.సి. వారి ఆఫీసు.

సుడిగాలిలా మేనేజర్ గదిలోకి పోయాడు శ్రీకర్, అభ్యంతరం చెప్పబోయిన ఆఫీసర్ నోరు అతని వాలెట్ చూడగానే మూతపడింది.

“వాట్ కెన్ ఐ డూ సర్?” అన్నాడు విషయంగా లేచి నిలబడి.

ఇంటర్‌పోల్ క్రైమ్ డిటెక్షన్ స్క్వాడ్ ఐడెంటిటీ టోకెన్ వున్నదా వాలెట్‌లో. ఆ స్క్వాడ్ మెంబర్లు అవసరాలు వెంటనే తీర్చమని అన్ని ట్రావెలింగ్ ఏజెన్సీలకు ఆర్డర్స్ యివ్వబడి వుంది.

రెండు నిముషాలు మాట్లాడాడు శ్రీకర్. మూడో నిముషంలో బిందు దగ్గిరికి తిరిగి వచ్చాడు. పదో నిముషం నడుస్తూ వుండగా షెడ్యూల్ టైం కంటే పావుగంట ముందుగా గాలిలోకి లేచింది వైకౌంట్.

“లేడీస్ అండ్ జంటిల్మన్! కొన్ని అనివార్య కారణాల వల్ల కలకత్తా చేరుకునే ముందు షిల్లాంగ్‌లో దిగవలసి వచ్చింది. మీకు ట్రబుల్ యిస్తున్నందుకు చాలా విచారిస్తున్నాం” అంటూ మృదువుగా ఎనౌన్స్ చేసింది ఎయిర్ హోస్టెస్.

ఎందుకు మార్పు చేయబడిందో ఆమెకు గూడా తెలియదు.

* * *

షిల్లాంగ్ నుంచి నీటాంగ్‌కు మూడు గంటల ప్రయాణం, కొండ చెరియల మీద గంటకు నలభై కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలిగితే! శ్రీకర్‌ని అనుసరించిన షిల్లాంగ్ ఐ.జి.పి. గారి డ్రైవర్ తను ప్రాణాలతో ఇంటికి తిరిగిపోతానన్న ఆశను వదులుకొని కూర్చున్నాడు.

మాక్సిమమ్ స్పీడ్‌లో నడిచింది జీప్. గంటన్నర గడిచే సరికే నీటాంగ్ జనరల్ హాస్పిటల్ ముందు ఆగింది. ఇంజన్ కూడా ఆఫ్ చేయకుండా కిందికి దూకాడు శ్రీకర్. బిందు చెయ్యి పట్టుకొని లోపలకు పరిగెత్తాడు. 'స్పెషల్ వార్డ్' లో అడుగు పెట్టి పరుగు ఆపారు యిద్దరూ.

కార్నర్ రూమ్ దగ్గిరికి వచ్చేసరికి బిందు గుండెలు వేగంగా కొట్టుకోసాగాయి. ఆమె హృదయం కీడును శంకించసాగింది.

గది బయట నిలబడి వున్నారు కులకర్ణి గారు. ఆయన పక్కనే గోడకు ఆనుకొని నిలబడి శూన్యంలోకి చూస్తున్నాడు ముఖేష్[2].

బిందును చూడగానే కులకర్ణిగారి ముఖం కొంచెం తేటపడింది.

---

[2] వాన్‌టెడ్ డెడ్ ఆర్ ఎలైవ్, కిస్ కిస్ కిల్ కిల్, గన్ ఫైట్ ఇన్ గ్రీన్‌లాండ్ మొదలైన నవలల్లో సి.ఐ.బి. సెకండ్ ఏజంట్ ముఖేష్‌ని గురించి వివరించబడింది.

"ఏమిటి సార్! ఏమయింది?" అని అడిగింది. తన ప్రశ్నకు ఏ సమాధానం వస్తుందో అప్పటికి అర్థం చేసుకోగలిగిన బిందు.

గది తలుపులు తెరుచుకున్నాయి. చెమటలు పట్టిన ముఖాలు తుడుచుకుంటూ బయటికి వచ్చారు ఇద్దరు డాక్టర్లు.

"ఆ బిందు ఎవరో– వెంటనే పిలిపించటం మంచిది సార్! అతనికి వెంటనే స్పృహ రావాలి. లేకపోతే చాలా ప్రమాదం" అన్నాడొక డాక్టర్.

వారి పక్కనుంచే లోపలికి గెంతింది బిందు. లోపలి దృశ్యం చూసి చిత్తరువులా నిలబడిపోయింది. వెనుక వచ్చిన శ్రీకర్ పట్టుకోకపోయినట్లయితే విరుచుకు పడిపోయి వుండేది.

తెల్లటి షీట్సు పరిచిన బెడ్ మీద అపస్మారక స్థితిలో పడి వున్నాడు షాడో. ఒకవైపు స్టాండ్ మీద బ్లడ్ బ్యాంక్ వుంది.

అతని మీద కప్పిన దుప్పటికి రక్తపు మరకలు కూడా వున్నాయి. ప్రతి అరగంటకూ ఒక దుప్పటిని మార్చుతున్నారు నర్సులు.

## 2

చుట్టూ ఆవరించుకుని వున్న చీకటిని, అందులో నిలబడి నోర్లు తెరిచి తనను మ్రింగటానికి ప్రయత్నిస్తున్న భయంకర ఆకారాలను వదిలించుకోవాలని విశ్వప్రయత్నం చేస్తున్నాడు షాడో.

ఎవరిదో చల్లటి చెయ్యి నుదుటి మీద పడింది. బాగా పరిచయం వున్న కంఠం ఒకటి “రాజూ.... రాజూ.....” అని పిలుస్తున్నది. కనులు విప్పాలని ప్రయత్నించాడు. ప్రయోజనం లేకపోయింది.

అస్పష్టంగా– మైళ్ళ దూరం నుంచి వినిపిస్తున్నట్లు వినిపించాయి కొన్ని మాటలు. ఏవో కొన్ని తప్ప మిగిలిన కంఠాలన్నీ తన పరిచయస్తులవే.

“ఐ కాంట్ సే డెఫినిట్లీ – యింకో ఇరవై నాలుగు గంటలు గడిస్తే గాని ఏ సంగతీ తెలియదు.”

“ఫ్రాంక్‌గా చెప్తున్నాం. చాలా రక్తం వేస్ట్ అయింది. బ్లడ్ ఎక్కించినా వామిటింగ్స్ మూలంగా ప్రయోజనం లేకుండా పోతున్నది. ఇలాగే కంటిన్యూ అయితే అనుమానమే.”

“కాదు... కాదు.... అలా ఎన్నటికీ కాదు..... నా రాజు నన్ను అన్యాయం చేసి పోవటానికి వీలు లేదు.” గద్గదంగా అంటున్నదొక కంఠం.

“మరేం భయం లేదు బిందూ.... ఢిల్లీ నుంచి స్పెషలిస్ట్‌లను పిలిపిస్తున్నాం. మానవ ప్రయత్నం ఎంతవరకూ చేయగలమో....అంతవరకూ చేద్దామమ్మా......”

“ఇడియట్.... బ్లడీఫూల్..... అంతా గొడవలు లేకుండా కంప్లీట్ చేసినవాడు – ఆ ఆడదాని కోసం ప్రాణాల మీదకు తెచ్చుకున్నాడు. ఎందుకు చేయాలి? అటువంటి చీడపురుగులతో మాట్లాడటం దేనికి, షూట్ చేసి రాక.”

“ఇలా అవుతుందని గురువుగారు మాత్రం అనుకున్నారా? ఏదో పొరపాటు జరిగిపోయింది.”

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2382**

* * *

**Read other books of Madhu Babu @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Madhu+babu&id=20**